సంచలన తెలుగు దినపత్రిక

PRGI : T/TG/2026/0126/4786/1242

# హంస కలం వార్త

HAMSA KALAM VARTA

తెలంగాణ-ఆంధ్రప్రదేశ్, సంపుటి-01, సంచిక-93, చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి, వేల : రూ.5/- ఆదివారం 03- 05 - 2026

రిపోర్టర్లు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుస్తున్న పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)

సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044

9966555449

హంస కలం వార్త

## రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

- తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పేరిట పార్టీ స్థాపించిన కవిత
- పేరు మార్పుతో టీఆర్ఎస్ కు ఈసీ ఆమోదం
- రేపు (శనివారం) 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొననున్న కవిత
- హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం
- తెలంగాణ భవిష్యత్‌పై పార్టీ విజన్, రోడ్‌మ్యాప్‌ను వివరిస్తానని ప్రకటన
- కొత్త పార్టీ ఏర్పాటు తర్వాత కవిత తొలిసారి మీడియా ముందుకు!



కొత్తగా ఏర్పాటైన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియా ముందుకు రానున్నారు. మే 2వ తేదీ (శనివారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో జరిగే 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. - మిగతా 2 లో

## మేడే వేళ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు

# సీఎం రేవంత్ రెడ్డి మరో శుభవార్త.!

- తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు మేడే వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది.
- దీంతో కార్మికులు ఉబ్బి తబ్బిపోతున్నారు.
- ముఖ్యంగా ప్రభుత్వం ఆర్టీసీని అన్ని రకాలుగా ఆదుకుంటామని స్పష్టం చేసింది
- కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎలాంటి ఆందోళనలు చెందాల్సిన అవసరంలేదని చెప్పింది.




మేడే వేళ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి మరో శుభవార్త.!. దేశ వ్యాప్తంగా ఎక్కడ చూసిన మేడే సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ క్రమంలో తెలంగాణలో కూడా

## వాణిజ్య సిలిండర్ ధరల పెంపు

ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం

- అంతిమంగా సామాన్యుడిపై భారం పడుతుందని ఆందోళన
- హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి వ్యాపారులకు ఆర్థిక భారమన్న మంత్రి
- ఎన్నికల తర్వాత ధరల పెంపు మోసం చేయడమేనని వ్యాఖ్య



కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ ధరలు పెంచడం వల్ల ఆ ప్రభావం అంతిమంగా సామాన్యుడిపై పడుతుందని తెలంగాణ - మిగతా 2 లో

## ట్రంప్‌ను 'చిన్నారుల హంతకుడు'గా అభివర్ణించిన ఇరాన్

- నష్టపరిహారం చెల్లించి, తమ ప్రాంతం విడిచి వెళ్లాలని అమెరికాకు డిమాండ్
- బలప్రయోగం చేస్తే కఠినమైన చెంపదెబ్బ తప్పదని తీవ్ర హెచ్చరిక
- ఇటీవల దాడులకు ప్రతీకారంగానే ఇరాన్ ఘాటు వ్యాఖ్యలు
- కాల్పుల విరమణ కొనసాగుతున్నా పెరుగుతున్న మాటల యుద్ధం



పశ్చిమాసియాలో కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, ఇరాన్, అమెరికా మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. - మిగతా 2 లో

## జెఫ్రీ ఎప్‌స్టీన్ సూసైడ్ నోట్... ఏడేళ్లుగా రహస్యం!

- జెఫ్రీ ఎప్‌స్టీన్ ఆత్మహత్యకు ముందు రాసిన సూసైడ్ నోట్ వెలుగులోకి
- గత ఏడేళ్లుగా ఈ నోట్‌ను ఫెడరల్ కోర్టులో రహస్యంగా ఉంచిన వైనం
- జైలులోని తోటి ఖైదీ వద్ద ఈ లేఖ లభ్యమైనట్లు వెల్లడి
- నోట్‌ను బహిర్గతం చేయాలంటూ కోర్టును ఆశ్రయించిన న్యూయార్క్ టైమ్స్



అమెరికాలో సంచలనం సృష్టించిన లైంగిక నేరగాడు, వివాదాస్పద ఫైనాన్షియర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ జైలులో ఆత్మహత్య చేసుకోవడానికి ముందు రాసినట్లుగా భావిస్తున్న ఒక సూసైడ్ నోట్‌ను గత ఏడేళ్లుగా అత్యంత రహస్యంగా ఉంచినట్లు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో వెల్లడించింది. ఈ నోట్‌ను - మిగతా 2 లో

## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర

తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ



- మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ
- ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక
- రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ

వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం

# మరోసారి చిక్కుల్లో విజయ్

- చర్యలు తీసుకోవాలని ఈసీ, పోలీసులకు బాలల కమిషన్ సిఫార్స్?
- ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు
- నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణలు




తమిళగ వెట్రి కళగం (ɔఎఖ) అధ్యక్షుడు విజయ్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. విజయ్?పై చర్యలు తీసుకోవాలని తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ɔచీూజూజ=) పోలీస్? శాఖతో పాటు ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. పిల్లలను భావోద్వేగపరంగా ప్రేరేపించి, ɔఎఖకి ఓటు వేసేలా తమ తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చేలా చేసి వారిని ఓట్లు సేకరించే సాధనంగా విజయ్ ఉపయోగించుకున్నారని కమిషన్ పేర్కొంది. ఎన్నికల ప్రచార ప్రసంగాల ద్వారా పిల్లలు తమ తల్లిదండ్రుల ఓటు నిర్ణయాలను ప్రభావితం చేసేలా ప్రేరేపించారన్న ఆరోపణల నేపథ్యంలో కమిషన్ ఈ నిర్ణయం తీసుకుంది. "ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ చట్టాల ప్రకారం పిల్లలను సహాయకులుగా లేదా సామాన్య ప్రజలను చేరుకోవడానికి ఒక మాధ్యమంగా ఉపయోగించడం నిషేధం. ఈ విషయంలో తమిళ వెట్రి కళగం నాయకుడు జోసెఫ్ విజయ్, ఆయన ప్రచార విభాగం తమ రాజకీయ

## కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి స్పందించిన మల్లికార్జున ఖర్గే



- సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారని వ్యాఖ్య
- పార్టీ అధిష్ఠానం కూడా త్వరలో ఈ అంశంపై చర్చిస్తుందన్న ఖర్గే
- తాను సీఎం కావడానికి ఆ కుర్చీ ఖాళీగా లేదని వ్యాఖ్య

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే మరోసారి స్పందించారు. - మిగతా 2 లో

## పవనన్నా ఇది మనందరి విజయం



- డిప్యూటీ సీఎం ప్రశంసలకు లోకేష్ స్పందన
- ఏపీలో నిన్న పదో తరగతి ఫలితాలు విడుదల
- గతేడాది కంటే మెరుగ్గా ఫలితాలు
- పదో తరగతి ఫలితాలపై లోకేష్ ను ప్రశంసించిన పవన్
- ధన్యవాదాలు తెలిపిన లోకేష్
- కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే మెరుగైన ఫలితాలని వెల్లడి
- విద్యాశాఖను దేశానికే ఆదర్శంగా నిలుపుతామని హామీ

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించినందుకు రాష్ట్ర - మిగతా 2 లో

## ఏపీ టెన్త్ రిజల్ట్స్ నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు



- పదో తరగతి ఉత్తీర్ణులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వ సంస్కరణల వల్లే మెరుగైన ఫలితాలు వచ్చాయని వ్యాఖ్య
- విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ప్రణాళికలను ప్రశంసించిన పవన్
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంపై హర్షం
- విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులకు, అధికారులకు అభినందనలు

ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం- మిగతా 2 లో

# వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉంది

- మేడే కార్యక్రమం వేదికగా వైసీపీపై సీఎం తీవ్ర విమర్శలు
- అది వైసీపీ కాదు గొడ్డలి పార్టీ అని ఎద్దేవా
- ఎన్నికల హామీ మేరకు విద్యుత్ ఛార్జీల తగ్గింపు
- పవన్, లోకేష్‌ల పనితీరుపై సీఎం ప్రశంసలు
- ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచే నివేదికలు స్వీకరిస్తామని ప్రకటన




అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఏర్పాటు చేసిన 'ప్రజా వేదిక' సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై తీవ్రస్థాయిలో

హంస కలం వార్త
HAMSA KALAM VARTA
ఆదివారం 03- 05 - 2026

# రేపు హైదరాబాదులో కవిత కీలక ప్రెస్ మీట్

మొదటిపేజీ తరువాయి – తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఈ కార్యక్రమాన్ని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంపై కవిత స్పందిస్తూ, తన కొత్త పార్టీని విజయవంతంగా ప్రారంభించిన అనంతరం జర్నలిస్టులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించిన తమ పార్టీ సమగ్ర దార్శనికతను, రాష్ట్ర ప్రగతి కోసం రూపొందించిన రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా పంచుకుంటానని ఆమె పేర్కొన్నారు. కొత్త పార్టీని స్థాపించిన తర్వాత కవిత తొలిసారిగా అధికారికంగా మీడియా సమావేశంలో పాల్గొంటుండటంతో ఈ కార్యక్రమానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. తెలంగాణ అభివృద్ధిపై ఆమె ప్రకటించబోయే ప్రణాళికలు, పార్టీ విధానాలు ఎలా ఉండబోతున్నాయనే విషయంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

# పవనన్నా... ఇది మనందరి విజయం

మొదటిపేజీ తరువాయి – విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. "పవనన్నా ఇది మనందరి విజయం" అంటూ వినమ్రంగా బదులిచ్చారు. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ, ప్రభుత్వం సమష్టిగా కృషి చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. పవన్ కల్యాణ్ ప్రోత్సాహం, అందరి సహకారంతో ఏపీ విద్యాశాఖను దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుతానని లోకేష్ స్పష్టం చేశారు. అంతకుముందు, పదో తరగతి ఫలితాలపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విద్యాశాఖలో మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని, కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే అద్భుత ఫలితాలు వచ్చాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం పెరిగిందని పవన్ గుర్తుచేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8 శాతం నుంచి 78.39 శాతానికి పెరగడం శుభపరిణామమన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు అమలు చేసిన 100 రోజుల ప్రణాళిక వంటివి సత్ఫలితాలనిచ్చాయని ఆయన వివరించారు. ఈ విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు పవన్ అభినందనలు తెలియజేశారు.

## ట్రంప్‌ను 'చిన్నారుల హంతకుడు'గా అభివర్ణించిన ఇరాన్

మొదటిపేజీ తరువాయి – ఇరాన్ అధ్యక్ష కార్యాలయానికి చెందిన ఉన్నతాధికారి సయ్యద్ మెహదీ తబాతబాయి.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను 'పిల్లల హంతకుడు' అని సంబోధిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా వెంటనే తమకు నష్టపరిహారం చెల్లించి, ఈ ప్రాంతం విడిచి వెళ్లిపోవాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, అమెరికా చౌకబారు మైండ్ గేమ్స్, వాక్చాతుర్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. "శాంతి, స్నేహాన్నే ఇరాన్ ఎల్లప్పుడూ కోరుకుంటుంది. కానీ, ఎవరైనా మాతో బలప్రయోగం చేసే భాషలో మాట్లాడితే, వారికి కఠినమైన చెంపదెబ్బ తప్పదు" అని ఆయన హెచ్చరించారు. "పిల్లల హంతకుడు తవ్విన గొయ్యి నుంచి అమెరికా అధికారులు బయటపడి, తమ దేశానికి తిరిగి వెళ్లాలి" అని తబాతబాయి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. కాల్పుల విరమణకు ముందు అమెరికా, ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడుల్లో పౌరులు మరణించారని ఇరాన్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, మినాబ్‌లోని ఓ పాఠశాలపై జరిగిన దాడిలో వంద మందికి పైగా బాలికలు మరణించారని ఇరాన్ చెబుతోంది.

## ఏపీ టెన్త్ రిజల్ట్స్ నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

మొదటిపేజీ తరువాయి – పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్-టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వాణిజ్య సిలిండర్ ధరల పెంపు

మొదటిపేజీ తరువాయి – రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఏకంగా రూ.993 పెంచారని, దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, కేఫ్‌లు, వీధి వ్యాపారులు, బేకరీలపై పెను భారం పడుతుందని అన్నారు. ఇది సామాన్యులకు ఆర్థిక భారమే అన్నారు. ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడమంటే ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు ఈరోజు భారీగా పెరిగిన విషయం తెలిసిందే.

# రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర

మొదటిపేజీ తరువాయి – మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు. నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

# కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మరోసారి స్పందించిన మల్లికార్జున ఖర్గే

మొదటిపేజీ తరువాయి – కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉండబోదని తెలిపారు. నాయకత్వ సమస్యపై నెలకొన్న గందరగోళాన్ని పార్టీ అధిష్ఠానం కూడా త్వరలోనే నివృత్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారని, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండవచ్చని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు తనను, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. లోక్‌సభలో ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సరైన సమయంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మల్లికార్జున ఖర్గే ముఖ్యమంత్రి పదవి చేపడితే స్వాగతిస్తామని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర అన్నారు. ఈ ప్రకటనపై కూడా ఖర్గే స్పందించారు. ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీగా లేదని, కాబట్టి అలాంటి చర్చకు తావులేదని స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రి కావాలని జి. పరమేశ్వరకు ఉండవచ్చు, మీరు (విలేకరులు) స్వాగతించవచ్చు, ఎవరైనా అంగీకరించవచ్చు కానీ ఈ విషయాలను నిర్ణయించేది సోనియా గాంధీ అని తెలిపారు.

# వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉంది

మొదటిపేజీ తరువాయి – విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఉన్నది వైసీపీ కాదని, అదో గొడ్డలి పార్టీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని, వైసీపీ అధినేతకు మానసిక సమస్యలు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. తాము ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను రెండు గంటల్లో కూల్చివేయడమే వారి విధ్వంసకర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే, ఆ పార్టీ అధికారంలోకి వచ్చి విధ్వంసం సృష్టించిందని మండిపడ్డారు. గడచిన 22 నెలలుగా తమ కూటమి ప్రభుత్వం.. గత పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తెచ్చేందుకు కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఛార్జీలు పెంచబోమని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజలపై ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపిందని ఆయన గుర్తుచేశారు. తమ ప్రజా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజలిచ్చే సహకారమే తమకు పెద్ద శక్తి అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాముల పనితీరును సీఎం అభినందించారు. పంచాయతీరాజ్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మార్పులు తీసుకొచ్చారని, విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ సంస్కరణలు అమలు చేసి పదో తరగతిలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించేలా చేశారని ప్రశంసించారు. ఇక నుంచి ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచి నేరుగా సమాచారం తీసుకుంటానని కీలక ప్రకటన చేశారు. తాను టీమ్ లీడర్‌గా ఉన్నానని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని హితవు పలికారు. అంతకుముందు, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

# జెఫ్రీ ఎప్‌స్టీన్ సూసైడ్ నోట్... ఏడేళ్లుగా రహస్యం!

మొదటిపేజీ తరువాయి – బహిర్గతం చేయాలని కోరుతూ ఆ పత్రిక కోర్టును ఆశ్రయించడంతో ఈ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఎప్‌స్టీన్ మృతిపై దర్యాప్తులో ఈ లేఖ కీలకం కానుందని నిపుణులు భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... ఎప్‌స్టీన్ 2019 ఆగస్టులో మాన్‌హాటన్ కరెక్షనల్ సెంటర్‌లోని తన గదిలో మరణించిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఘటనకు కొన్ని వారాల ముందు జులై నెలలో అతను మొదటిసారి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆ సమయంలో అతని సెల్‌మేట్, పలు హత్య కేసుల్లో శిక్ష అనుభవిస్తున్న మాజీ పోలీస్ అధికారి నికోలస్ టార్టాగ్లియోన్‌కు ఈ నోట్ దొరికింది. వారిద్దరి గదిలోని ఒక పుస్తకంలో, పసుపు రంగు కాగితంపై 'ఇక వీడ్కోలు చెప్పే సమయం వచ్చింది' అని రాసి ఉన్నట్లు టార్టాగ్లియోన్ గుర్తించాడు. తనపై దాడి చేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడని ఎప్‌స్టీన్ ఆరోపిస్తాడేమోనన్న భయంతో, టార్టాగ్లియోన్ ఆ నోట్‌ను జైలు అధికారులకు కాకుండా నేరుగా తన న్యాయవాదులకు అప్పగించాడు. వారు దాని ప్రామాణికతను నిర్ధారించుకున్నారని చెబుతున్నప్పటికీ, ఆ తర్వాత టార్టాగ్లియోన్ కేసును విచారిస్తున్న ఫెడరల్ జడ్జి ఆ నోట్‌ను సీల్ చేసి, గోప్యంగా ఉంచాలని ఆదేశించారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఇప్పటివరకు ఎప్‌స్టీన్ మృతిపై దర్యాప్తు చేస్తున్న అధికారులు గానీ, న్యాయ శాఖ గానీ ఈ నోట్‌ను పరిశీలించలేదు. ఈ నోట్‌కు టార్టాగ్లియోన్ కేసుతో సంబంధం లేదని, ఎప్‌స్టీన్ చివరి రోజుల్లోని మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవడానికి, అతని మృతిపై దర్యాప్తులో ఇది కీలకమైన ఆధారమని న్యూయార్క్ టైమ్స్ వాదిస్తోంది. అందుకే దానిని బహిర్గతం చేయాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రపంచంలోని అత్యంత శక్తిమంతులతో ఎప్‌స్టీన్ నెరిపిన లైంగిక నేరాల నెట్‌వర్క్‌కు సంబంధించిన వేలాది పత్రాలు ఇటీవల బయటకు వస్తున్న నేపథ్యంలో ఈ సూసైడ్ నోట్ ఉదంతం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఫెడరల్ సెక్స్ ట్రాఫికింగ్ ఆరోపణలపై విచారణ ఖైదీగా ఉండగానే ఎప్‌స్టీన్ మరణించడం అప్పట్లో జైలు భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది.

## మేడే వేళ తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి మరో శుభవార్త.!.

మొదటిపేజీ తరువాయి – కార్మికులు మేడే వేడుకల్ని జరుపుకున్నారు. ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ జాక్ తమ న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మెను చేపట్టింది. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఆర్టీసీ కార్మికులు డిమాండ్లపై దిగొచ్చి వారి సమస్యల్ని పరిష్కరించింది. మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు మెరుపు ధర్నాను చేపట్టారు. నర్సంపేట్ కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. మరో ఇద్దరు ఆర్టీసీ సిబ్బంది ఆత్మహత్యకు యత్నించారు. ఫైనల్ గా ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ప్రభుత్వం దిగొచ్చింది. ఈ క్రమంలో మేడే వేళ ఆర్టీసీ కార్మికులకు మరో శుభవార్త చెప్పింది. ముఖ్యంగా.. సమ్మె కాలంకు మూడు రోజుల పాటు వేతనంతో కూడిన సెలవు దినంగా పరిగణించింది. అంతే కాకుండా.. కేసుల ఎత్తివేతకు సీఎం రేవంత్ రెడ్డి సైతం అంగీకరించారు.ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాలు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు చేసిన విజ్ఞప్తి మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ అహంకారం వల్లే నేతలు బైటకు పోతున్నారు.!. మాజీ సీఎంపై కడియం శ్రీహరి సెన్సేషనల్ కామెంట్స్.. మేడే వేళ దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేసి కార్మికులకు ఊహించని శుభవార్త చెప్పారు. మరో వైపు కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గిగ్ వర్కర్ల కోసం రూ.5 లక్షల ప్రమాద బీమాను సైతం అమలు చేశామన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల చొప్పున బోనస్ ఇచ్చామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం పట్ల ఆర్టీసీ జాక్ హర్షం వ్యక్తం చేసింది..

# మరోసారి చిక్కుల్లో విజయ్



మొదటిపేజీ తరువాయి – పార్టీని సామాన్య ప్రజలకు చేరవేయడానికి పిల్లలను సహాయకులుగా, మాధ్యమంగా చాలా చాకచక్యంగా ఉపయోగించుకున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది ఏమాత్రం అనుమతించే వ్యూహం కాదు. ఈ క్రమంలోనే ఆయన బాలల న్యాయ (సంరక్షణ, రక్షణ) చట్టం, 2015లోని సెక్షన్లు 75, 83లను ఉల్లంఘించారు. అందువల్ల, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు విజయ్‌పై అధికారిక విచారణ జరపాలి.

**తమిళనాడు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్**

మరోవైపు పిల్లలను రెచ్చగొట్టే విధంగా ఉన్న విజయ్ ప్రసంగాలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, యూట్యూబ్‌లో ప్రచారం అవుతున్నాయని బాలల కమిషన్ గుర్తుచేసింది. అలాంటి కంటెంట్‌ను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. "అయితే, పెద్దలు ఇలాంటి చట్టపరమైన ఉల్లంఘనలపై ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుంది. కానీ పిల్లలకు చట్టపరమైన నిబంధనల గురించి అవగాహన ఉండే అవకాశం లేదు. అందువల్లే, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ సంస్థ విజయ్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తోంది." అని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్? పేర్కొంది. 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీవీకే పార్టీ జోరుగా ప్రచారం చేసింది. ఈ క్రమంలోనే ఓ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎఖ అధినేత విజయ్, పిల్లలు తమ తల్లిదండ్రులను 'ఈల' (ఔష్ట్రఁశ్రీవ) గుర్తుకు ఓటు వేయమని చెప్పాలంటూ సూచించారు. ఈ ప్రసంగం తర్వాత విజయ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వివిధ వర్గాల నుంచి అనేక ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు తీవ్రమయ్యాయి. రాజకీయ ప్రయోజనాల కోసం పిల్లలను ప్రేరేపించడం చట్టవిరుద్ధమైన చర్య అని విమర్శలు వచ్చాయి.

**ఆలయాలను సందర్శిస్తున్న విజయ్**

ఇదిలా ఉండగా ఎన్నికల ముగిసిన తర్వాత సినీనటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ వరసగా దేవాలయ పర్యటనలు చేస్తున్నారు. బుధవారం మహారాష్ట్రలోని ప్రసిద్ధ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. షిర్డీ చేరుకున్న ఆయనకు ఆలయ పూజారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. సాయిబాబా ఆలయంలో విజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా సమాధిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట టీవీకే పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఉన్నారు. ఈనెల 23న ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం విజయ్ ప్రార్థనలు చేశారని టీవీకే వర్గాలు తెలిపాయి. విజయ్ రాకతో షిర్డీ ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. తమ అభిమాన నటుడిని చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, అభిమానులు అక్కడికి చేరుకున్నారు. అంతకుముందు తమిళనాడులోని తూత్తుకుడి జిల్లా తిరుచెందూరులో ఉన్న ప్రసిద్ధ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు విజయ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి ఆయుధమైన బల్లెం, శాలువాతో విజయ్‌ను సత్కరించారు. స్వామి నిజరూప దర్శనంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట టీవీకే ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. విజయ్‌ను చూసేందుకు ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలి వచ్చారు.

# హైదరాబాద్ మెట్రో ఇక తెలంగాణ ప్రభుత్వ పరం

మొదటిపేజీ తరువాయి – నియంత్రణ, మెరుగైన సేవలు, రెండో దశ విస్తరణ వేగం మరింత పెరగనుంది. దీంతో ప్రయాణికులకు మేలు కలుగుతుందని కామన్ పీపుల్ చెప్పుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం.. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును ఎల్ అండ్ టీ సంస్థ నుంచి అఫీషియల్‌గా టేకోవర్ చేసుకుంది. దీనికి సంబంధించి ఎల్ అండ్ టీ సంస్థతో డీల్ పూర్తైయింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి షేర్ల బదిలీ ప్రక్రియ అధికారికంగా పూర్తి అయింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టులో ఎల్ అండ్ టీ సంస్థకు ఉన్న మొత్తం వాటా విలువ రూ. వెయ్యి నాలుగు వందల అరవై ఒక్క కోట్ల 47 లక్షలుగా ఉంది. ఆ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. 1461.47 కోట్ల నిధులను ఎల్ అండ్ టీ సంస్థకు చెల్లించడంతో హైదరాబాద్ మెట్రో రైలు ఆస్తులు, నిర్వహణ బాధ్యతలు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పరం అయ్యాయి. ఈ ప్రక్రియ పూర్తి కావడంతో ఇప్పటివరకు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో నడుస్తున్న ఈ హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు కాస్తా.. ఇక నుంచి పూర్తి ప్రభుత్వ సంస్థగా మారిపోనుంది. అయితే ఈ హైదరాబాద్ మెట్రో స్వాధీన ప్రక్రియను ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికే పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ మెట్రో ప్రాజెక్టును కొనుగోలు చేయడం కోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం కోరిన అప్పు మంజూరు కావడంలో కొంత లేట్ అయింది. దీంతో ఐఆర్ఎఫ్‌సీ నుంచి నిధులు రావడం కాస్త ఆలస్యం కావడంతో ఈ మెట్రో స్వాధీన ప్రక్రియకు సంబంధించిన గడువును మరింత కాలం పొడిగించాల్సిన పరిస్థితి వచ్చింది. తాజాగా ఐఆర్ఎఫ్‌సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు అందడంతో ఈ ప్రక్రియ పూర్తైయింది. ఇక హైదరాబాద్ మెట్రో తెలంగాణ ప్రభుత్వం చేతుల్లోకి రావడంతో ప్రయాణికులకు మంచి రోజులు రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో మెట్రో రైల్ టికెట్ల ధరలు నియంత్రణలో ఉండనున్నాయి. ఇష్టమొచ్చినట్టు టికెటర్ రేట్స్ పెరిగే అవకాశాలు లేవు. మెట్రో రెండో దశ విస్తరణ పనులు మరింత వేగంగా జరిగే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు హైదరాబాద్ మెట్రో ప్రైవేట్ సంస్థ చేతిలో ఉండటంతో వారికి లాభామే తప్ప ఇతర అంశాలను పెద్దగా పట్టించుకోరు. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేతిలోకి రావడంతో లాభాల కంటే ప్రజలకు సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుపుతున్నారు. 2017 నవంబర్‌లో ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం మూడు కారిడార్లలో 69 కిలోమీటర్ల మేర తన సేవలు అందిస్తోంది. రోజుకు దాదాపు 4.50 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తూ, ఇప్పటివరకు 86 కోట్ల ప్రయాణాలను నమోదు చేసింది. మొత్తంగా మూడు కారిడార్లలో రైళ్లు నడుస్తున్నాయి. ఎల్ బీ నగర్ నుంచి మియాపూర్ వరకు మొదటి కారిడార్.. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు రెండో కారిడార్.. నాగోల్ నుంచి రాయదుర్గం వరకు మూడో కారిడార్ నడుస్తోంది.

# ఉగ్రవాదులకు దడ పుట్టిస్తున్న మోదీ సర్కార్

మొదటిపేజీ తరువాయి – ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం ఉద్దేశాలు, మాటలు కాకుండా కఠినమైన చర్యల ద్వారా తన ఉక్కు సంకల్పాన్ని నిరూపించుకుంది" అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఏప్రిల్ 30, 2026న న్యూఢిల్లీలో జరిగిన జాతీయ భద్రతా సదస్సులో ఆయన మాట్లాడారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించేది లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. "భారత్, పాకిస్థాన్ ఒకేసారి స్వాతంత్ర్యం పొందాయి. కానీ నేడు భారత్ 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ' తో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకోగా, పాకిస్థాన్ 'ఇంటర్నేషనల్ టెర్రరిజం' కి కేంద్ర బిందువుగా మారింది" అని పాక్ తీరును ఆయన తీవ్రంగా ఎండగట్టారు. ఆయన మాటల్లో.. ఆపరేషన్ సిందూర్ భారత రక్షణ దళాల ఐక్యతకు సజీవ సాక్ష్యంగా నిలిచింది. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఒకే ప్రణాళికతో కలిసికట్టుగా పనిచేశాయి. మన సైన్యం ఇకపై విడివిడిగా కాకుండా ఉమ్మడి ప్రపంచ స్థాయి శక్తిగా ఎదిగిందని రక్షణ మంత్రి స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ కేవలం 72 గంటల్లోనే పూర్తయినా, దీని వెనుక సుదీర్ఘమైన సన్నాహక చర్యలు దాగి ఉన్నాయి. భవిష్యత్తులో శత్రువుల గుండెల్లో భయం పుట్టించేలా సైనిక సామర్థ్యం పెరిగింది. వనరులను వేగంగా సమీకరించడం, వ్యూహాత్మక నిల్వలు, స్వదేశీ ఆయుధాల విశ్వసనీయత మన రక్షణ వ్యవస్థలో అంతర్భాగంగా మారాయి. స్వదేశీ ఆయుధాలపై ప్రపంచ దేశాల దృక్కోణంలో సానుకూల మార్పు కనిపిస్తోంది. ఆపరేషన్ సిందూర్ విజయంతో అనేక దేశాలు మన రక్షణ ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఫలితంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.38,424 కోట్లకు చేరుకున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 62.66 శాతం అద్భుతమైన వృద్ధి. ఇటీవలి జర్మనీ పర్యటనలోనూ ఐరోపాలోని దిగ్గజ కంపెనీలు భారత ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి కనబరిచాయని, ఇది మన సైనిక విశ్వసనీయతకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఆధునిక యుద్ధ తంత్రంలో సాంకేతికత పాత్ర అమాంతం పెరిగింది. సైబర్ డొమైన్, అంతరిక్ష యుద్ధాలు, సమాచార సాంకేతికతతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రక్షణ రంగంలో కేంద్ర బిందువుగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉపయోగించిన బ్రహ్మోస్ లాంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థల నుంచి నిఘా ప్లాట్‌ఫారమ్‌ల వరకు ఏఐ సేవలను అత్యంత సమర్థవంతంగా వినియోగించారు. శత్రువుల దాడులను ముందుగానే పసిగట్టి, ఆ ముప్పును ఆదిలోనే మట్టుబెట్టే ఎన్నో అదృశ్య ఆపరేషన్లలో సైతం ఈ సాంకేతికత విశేషమైన పాత్ర పోషిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సైన్యంలో 'ఆగ్మెంటెడ్ ఇన్‌ఫాంట్రీ' గా మారిందని రక్షణ మంత్రి అభివర్ణించారు. టెక్నాలజీ ఆధారిత యుద్ధ యంత్రంగా సైన్యాన్ని మార్చేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా 'రుద్ర' బ్రిగేడ్లు, 'భైరవ్' బెటాలియన్లు, 'శక్తిబాన్' ఆర్టిలరీ రెజిమెంట్లు, 'దివ్యాస్త్ర' బ్యాటరీల వంటి అజేయమైన పోరాట విభాగాలను సైన్యం ఏర్పాటు చేసింది. సైనికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'స్పర్శ్' పోర్టల్ ద్వారా ఏఐ చాట్‌బాట్‌లను ఉపయోగిస్తూ పెన్షన్, వైద్య రికార్డుల సమస్యలను సులభంగా పరిష్కరిస్తూ సైనికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏఐ సాంకేతికతను కేవలం సైన్యానికే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధికి ప్రణాళికలు రచిస్తోంది. 'ఇండియా ఏఐ' మిషన్ కింద మారుమూల పట్టణాల యువత సైతం ఏఐ రంగంలో రాణించేలా అవకాశాలు కల్పిస్తోంది. ఫ్యూచర్ స్కిల్స్ ప్రోగ్రామ్, 10,000 కు పైగా జీపీయూ సామర్థ్యం అందుబాటులోకి తెచ్చింది. విజయవంతంగా ముగిసిన ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026లో 89 దేశాలు, సంస్థలు మన మేనిఫెస్టోకు మద్దతు పలికాయి. గ్లోబల్ సౌత్ దేశాలకు సైతం ప్రయోజనం చేకూర్చేలా 'ఏఐ ఫర్ ఆల్' అనే మంత్రంతో భారత్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తోంది. ఏఐ సాంకేతికతతో ఎన్ని లాభాలు ఉన్నాయో అవే స్థాయిలో భయంకరమైన సవాళ్లు కూడా పొంచి ఉన్నాయి. డీప్‌ఫేక్‌లు, సైబర్ దాడులు, స్వయంప్రతిపత్తి గల ఆయుధ వ్యవస్థలతో భవిష్యత్తులో ముప్పు తప్పదని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఏఐ మన చేయి జారితే రక్షణ కోసం సృష్టించిన సాధనమే వినాశనానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, బిగ్ డేటా సైన్స్ కలయికతో తయారైన సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ దీనికి అద్భుత ఉదాహరణ. రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, డీఆర్‌డీఓ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో నిర్వహించిన




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం-మేడే " వేడుకలలో పాల్గొని ప్రసంగించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ( టి.ఎన్.టి.యు.సి )నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకలకు ముఖ్య అతిధిగా పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసన సభ్యులు బక్కని నరసింహులు హాజరవగా, ఎచీఖజ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వీఖ బోస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు గారు, అజ్మీరా రాజు నాయక్ , పోలంపల్లి అశోక్ , శ్రీపతి సతీష్ , కసిరెడ్డి శేఖర్ రెడ్డి , అవ్వారు మోహన్ , జగదీష్ మరియు పలువురు తెలుగుదేశం కుటుంబసభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** శంషిగూడ డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్ కాలనీ వెల్ ఫెయిర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా పాల్గొని రిబన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ వేసవిలో సామాన్య ప్రజల దాహార్తిని తీర్చే చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఎండలకు ఇబ్బంది పడకుండా తమ యొక్క దాహాన్ని తీర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలందరికి సూచించారు. ఎండలు మండుతున్న తరుణంలో రోడ్డుమీద వెళ్లే పాదచారులకు, వాహనదారులకు ఉపయోగపడేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఆదర్శ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, వెంకట్ నాయక్, శివానంద్, వెంకటరమణ, రాజేంద్ర, మురళి, సురేష్, రమేష్, మోహన్, జనార్దన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి లోని హైందవ నిమంత్రం కన్వెన్షన్ లో భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** జిల్లా కన్వీనర్ ఎస్. మల్లారెడ్డి అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, కేంద్ర మంత్రివర్యులు జి .కిషన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , రాష్ట్ర సంఘటన మంత్రి శేఖర్ జి, హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవ సారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులను ప్రారంభించేందుకు హైదరాబాద్‌కు రానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మే 10వ తేదీన హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. జనగ్రహ సభను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ, ఈ సభ సాధారణ రాజకీయ కార్యక్రమం మాత్రమే కాకుండా, తెలంగాణ అభివృద్ధి దిశగా ఒక మహత్తర ప్రజా ఉద్యమంగా నిలవాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తలతో పాటు హైదరాబాద్‌లోని ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రధానమంత్రి మోడీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, తెలంగాణకు అందిస్తున్న మద్దతు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించే అవకాశం లభిస్తుందని తెలిపారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సభకు ఆహ్వానం తెలియజేసి భారీ స్థాయిలో జన సమీకరణ చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దొడ్డి కొమురయ్య హాల్ లో సమావేశం జరిగినది




తీర్మాణాలు **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:**

1, మొదటి ప్రాధాన్యత తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం లో విలీనం చేయాలి.
2, ఉద్యోగ భద్రత కల్పించాలి
3, డిపో, డివిజన్, రిజియన్, జోనల్ కమిటీల నిర్మాణం.

తీర్మాణాలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి యూనియన్ సమ్మతి తెలియ జేయడం జరిగినది

# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

## అన్నదాన కార్యక్రమం



జహీరాబాద్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** జహీరాబాద్ మండలంలోని బుచినెల్లి గ్రామంలో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు బుద్ధ శకం 2570 వ వైశాల బుద్ధ పౌర్ణమి తథాకత్ గౌతమ బుద్ధుని జయంతిని పురస్కరించుకొని గౌతమ బుద్ధుని జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గా మాల మానాడు రాష్ట్ర కార్యదర్శి డి.ఇస్మాలప్ప హాజరై ఆయన మాట్లాడుతూ మహాత్మ గౌతమ బుద్ధుడు ప్రపంచ మానవజాతి శాంతిని కోరుకున్నారని మనిషి దుఃఖానికి మితి మీరిన కోరికలు కారణమని కోరికలను జయించినారు ఎలాంటి సమస్య అయినా ఎదుర్కొనగలరని బుద్ధుడు సూచించాడన్నారు బౌద్ధంతోనే శాంతి సమాజం సిద్ధిస్తుందని సమ సమాజం ఏర్పడుతుందని అలాంటి సమాజం కోసం మనమంతా కృషి చేయవలసిన అవసరం ఉందని తెలిపారు పీడిత సమాజానికి బౌద్ధంలోనే సమానత్వ మానవ విలువలు లభిస్తాయని గ్రహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించినట్లు వివరించారు తోటి మనిషిని బానిసగా చూస్తూ తమ ఆదిపత్యాన్ని కొనసాగించే మనవాదులు బౌద్ధాన్ని నాశనం చేశారన్నారు మనిషికి మనిషికి మధ్య అంటరానితనం పాటిస్తూ మూఢనమ్మకాలు పాటించే మతంలో బానిసలుగా జీవించ కూడదని బౌద్ధంలో మాత్రమే మనిషికి సమాన విలువ లభిస్తాయని అన్నారు బౌద్ధ పాటించడమే నిజమైన అంబేద్కరిజం అని అన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో తలారి గోపాల్ బి విష్ణు సిహెచ్. నర్సింలు జె వెంకట్ బి సతీష్ జగన్ గౌతమ్ లోకేష్ ఆర్ విట్టల్ ఆర్ నర్సింలు బి ప్రవీణ్ బి నవీన్ జె. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# కూకట్ పల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా మయాంక్ సింగ్

ఐఏఎస్ ని కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ గార్ల తో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ సర్కిల్ మరియు మాదాపూర్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని గాంధీ తెలియచేసారు. మియాపూర్ చౌరస్తా నుండి గండి మైసమ్మ వరకు గల ప్రధాన రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మియాపూర్ చౌరస్తా నుండి రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని , రోడ్డు విస్తరణ కై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగినది. టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు ఎవీఖాా ,జవీజ అధికారులు సమన్వయంతో పని చేయాలని, రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని , వరద ముంపు సమస్య పరిష్కారానికై ,శాశ్వత దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలోపోయిన నాలల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలందరికి అందుబాటులోకి తీసుకురావలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలాని, వరద ముంపు సమస్య కలగకుండా చూడలని, పనులలో వేగం పెంచేలా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువుల సుందరికరణలో భాగంగా గుర్రపు డెక్కను తొలగించాలని, చెరువులలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ను తొలగించాలని, చెరువుల సుందరీ కరణ పనులలో వేగం పెంచాలని, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. దీని పై జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ఐఏఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది.

# ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించాలి


## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) అధికారులు, సిబ్బంది ప్రయాణికుల పట్ల సానుకూల వైఖరిని అవలంబించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శనివారం ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి తో కలిసి ఉన్నతాధికారులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు లేవనెత్తిన అంశాలపై మంత్రి ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు.

**సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉండాలి:** ఆర్టీసీలో పని చేసే డ్రైవర్లు, కండక్టర్లు మరియు ఇతర కింది స్థాయి సిబ్బందిపై అధికారులు వేధింపు ధోరణితో కాకుండా స్నేహపూర్వక వాతావరణం లో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిబ్బందితో దురుసుగా ప్రవర్తించకుండా, ఆప్యాయతతో మరియు స్నేహపూర్వక వాతావరణంలో వారి ద్వారా పనులు చేయించుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. సిబ్బంది సమస్యలను నేరుగా వినేందుకు ప్రతి నెల రెండో మంగళవారం అన్ని డిపోలలో ఫిర్యాదుల పరిష్కార సమావేశాలను (+తీఅవఝుఅఎవ వీవవ్అఅస్త్రం) తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు.

మే 17 లోగా వసతుల మెరుగుదల : కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, మే 17వ తేదీలోగా అన్ని డిపోలు మరియు బస్ స్టేషన్లలో ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచాలని డిపో మేనేజర్లను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, తాగునీటి వసతి, పచ్చదనం మరియు పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. టికెటింగ్ విషయంలో తలెత్తే సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, సిబ్బందితో వాగ్వాదాలకు దిగడం సరికాదని పేర్కొన్నారు. అదేవిధంగా డిసెంబర్ 9, 2023న ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని గుర్తు చేస్తూ, ప్రజా ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఆర్టీసీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని డిపో మేనేజర్లకు దిశానిర్దేశం చేశారు.



**జూన్ నెలాఖరులోగా పెండింగ్ అంశాల పరిష్కారం: ఎండీ వై. నాగిరెడ్డి**

ఈ సమావేశంలో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ జూన్ నెలాఖరులోగా బస్టాండులలోని కమర్షియల్ షాపులకు సంబంధించిన పెండింగ్ అంశాలను మరియు ఇతర పరిపాలనాపరమైన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో సంస్థను మరింత లాభదాయకంగా, సేవా దృక్పథంతో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సిహెచ్. వెంకన్న, ఖుస్రో షా ఖాన్, రాజశేఖర్, సాలోమన్, ఎఫ్ఏ విజయపుష్ప, సిటీఎం శ్రీదేవితో పాటు వివిధ విభాగాల హెచ్‌ఓడీలు, రీజినల్ మేనేజర్లు ఒ డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

# మున్సిపల్ కోఆప్షన్ సభ్యులను సన్మానించిన 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అయిన మునిపల్లి సత్యనారాయణ ఎగమామిడి అనంతమ్మ, మహమ్మద్ రహమత్, సీమా సుల్తానలను 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో నిబద్ధతతో పని చేసి మున్సిపాలిటి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలులో అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని తెలిపారు. కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి సహకరిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి సందర్భంగా పులిమామామిడి మమత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి ఎప్పటికైనా ఉన్నత పదవులు లభిస్తాయని దీనిని దృష్టిలో ఉంచుకొని నాయకులు కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడాలని అన్నారు. ఇక ముందు కూడా అందరికి పదవులు లభిస్తాయని నిర్మల మేడం చెప్పినట్లు ఎవ్వరు కూడా నారాజు కాకుండా పనిచేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి పాల్గొని ఎన్నికైన సభ్యులందరికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ టి.శివాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, వార్డు కౌన్సిలర్లు పాతదొడ్డి అనిత, లక్ష్మి ప్రియ, గోపి ప్రియాంక, రోజా గౌడ్, లావణ్య, వాజీద్, కుతేజఫాతిమ, గౌసియా బేగం, బేగరి అరుణ్, ఎరుకల నర్సింలు, శజ్జి భాయ్, మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, కాలనీవాసులంతా ఐకమత్యంగా ఉండి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, నూతన సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీ అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నూతన కార్యవర్గ సభ్యులు సతీష్ గట్టోజి, మహమ్మద్ రషీద్, కార్తీక్ గౌడ్, బాలు నేత, మోహన్ రెడ్డి, షాబుద్దీన్, రాజిరెడ్డి, రామకృష్ణ, అన్సార్, మహాదేవ్, యాదగిరి, వెంకట్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, మేషక్ బాబు, మెహబూబ్ బి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి జేఎన్టీయూహెచ్ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్మెంట్ పై ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** ఈ కార్యక్రమంలో జెఎన్టిహెచ్ క్యాంపస్ ప్రెసిడెంట్ దీపిక మాట్లాడుతూ ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూడడం చాలా బాధాకరం. ప్రభుత్వం తీరు ఇలాగే ఉంటే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విద్యార్థి లోకాన్ని ఏకం చేసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దతించేంతవరకు ఉద్యమిస్తుందని హెచ్చరిస్తున్నాం. కావున ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి తమ దురాలోచనలు మానుకొని అలాగే పదివేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. అలాగే క్యాంపస్ వైస్ ప్రెసిడెంట్ నవదీప్ మాట్లాడుతూ ఈరోజు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చర్యల వల్ల ఎంతో మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోతున్నారు అలాగే వాళ్ళ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు అది విద్యార్థుల హక్కు అనే విషయాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించుకొని వెంటనే తగు చర్యలకు రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించకపోతే ఈ జేఎన్టీయూహెచ్ వేదికగా మళ్లీ విద్యార్థి ఉద్యమాలకు పురుడుపోస్తామని అని హెచ్చరించారు.

# శిథిల భవనాలపై అప్రమతం హైడ్రా హెల్ప్ లైన్

హైదరాబాద్ **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** శిథిల భవనాలపై అప్రమత్తం హైడ్రా హెల్ప్ లైన్ పాత శిథిలా వ్యవస్థలో ఉన్న భవనాలు కూలె ప్రమాదం ఉన్నట్లు గమనిస్తే వెంటనే 9000113667 కు సమాచారం ఇవ్వాలని హైడ్రా ప్రజలను కోరిది నివాస ప్రాంతాలు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదకరంగా ఉన్న కట్టడాలను ముందుగానే గుర్తించి భద్రంగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటుంది ఇటీవల బెంగళూరులో భారీ వర్షాల కారణంగా శివాజీ నగర్ లో ప్రహరీ కూలీ పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలను ఉదాహరణంగా చూపిస్తూ మన నగరంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు అవసరమని ఆడ్రా తెలిపింది ప్రాంతంలో శిథిల భవనం ఫోటోతో పాటు లొకేషన్ పంపితే తక్షణ చర్యలు తీసుకుంటామని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొంది వర్షాకాలం మాత్రమే కాదు అకాల వర్షాల సమయంలో కూడా ప్రమాదం ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది

# బాలానగర్ పోలీసులకు ఉచిత ఆరోగ్య శిబిరం: ఆరోగ్యంపై సీఐ కీలక సూచనలు!




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం శ్రమించే పోలీసుల కోసం బాలానగర్ పోలీస్ స్టేషన్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. నిరంతర ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదనే ఉద్దేశంతో బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కోసం శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్ఎస్సీ (=చీజ) హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు సిబ్బందికి పలు పరీక్షలు నిర్వహించారు. జనరల్ చెకప్, కంటి పరీక్షలు, షుగర్, బీపీతో పాటు కార్డియాలజీ, కీళ్ల నొప్పులకు సంబంధించిన పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం సిబ్బందికి ఉచితంగా మందులు అందజేసి, తగు జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ... "పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతుంటారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. సరైన సమయంలో భోజనం, యోగా, ధ్యానం వంటివి అలవర్చుకోవాలి" అని కోరారు. వైద్య సేవలు అందించిన ఆర్ఎస్సీ హాస్పిటల్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

హంస కలం వార్త
HAMSA KALAM VARTA
ఆదివారం 03- 05 - 2026

### భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!







ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్త ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.


భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హొటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హొటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

## మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

**గుండెల్లో మంట అంటే ఏమిటి?**

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూఎ×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

**ప్రారంభ లక్షణాలు ఏమిటి?**

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

**లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?**


ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

**గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:**

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

### బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

**9 రోజుల తర్వాత మరణిస్తుందా?**

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

**బొద్దింకలపై ప్రయోగం:**

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.


**బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.**

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

**శ్వాస లేకుండా 40 నిమిషాలు**

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

### విగ్రహ ప్రతిష్టాపన భాగంగా కొలుకుల జైహింద్ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** శనివారం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సమయపురం మారెమ్మ ( మహాలక్ష్మి) మరియు శ్రీరామలింగేశ్వర మరకత లింగ దేవాలయంలో ఈ కార్యక్రమంలో జై దుర్గా నవదుర్గ ఆలయం వ్యవస్థాపకులు శ్రీకాంతాచార్యులు. మారెమ్మ ఆలయ వ్యవస్థాపకులు పి. సెంథిల్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు ఎం.శ్రీధరాచార్యులు, ధర్మకర్తలు పి. రామకృష్ణ, ,. మల్లా చారి, ప్రభాకర్ మధు. రాయి విగ్నేష్ మైలారం రాజు. దినేష్. సింగ్. దేవేందర్. తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి ('సీఎం రిలీఫ్ ఫండ్') మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు అందజేయటం జరిగింది. వి.జగదీశ్వర్ గౌడ్



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** శేరిలింగంపల్లి నియోజకవర్గం నలగండ్ల గ్రామంలోని పార్టీ కార్యాలయం నందు 'సీఎం రిలీఫ్ ఫండ్' కు అరుహులైన భాధిత కుటుంబ సభ్యులుకు "టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు" "వి.జగదీశ్వర్ గౌడ్" నియోజకవర్గం స్థానిక నాయకులతో కలిసి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్') మంజూరైన చెక్కులను లబ్ధిదారుల కుటుంబాలకు అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతు ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి, అనారోగ్యం గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అండగా ఆర్థిక భరోసా ఇస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సహాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తుంది అని తెలియజేశారు."ఈ కార్యక్రమంలో "ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ మరియు సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, యువకులు, మహిళలు టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు..

### శ్రీరామ్ నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు

చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి పాద యాత్ర చేసిన హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ, శ్రీరామ్ నగర్ కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో మరియు అధికారులతో కలసి పాద యాత్ర చేయడం జరిగిందని, అలానే అధికారులతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే వీధి దీపాల సమస్యను కూడా వెంటనే సరిచేయాలని అలానే, కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు మరియు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై అన్ని విభాగాల వారిని సమన్వయ పరచి, ప్రతి సమస్యను వివరించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని చెప్పడం జరిగింది, అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ా్ఖీ× మల్లేష్, వీధి దీపాల సూపర్వైజర్ సుధాకర్, జలమండలి సూపర్వైజర్ నరేంద్ర వారి సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

### దొంగతనం కేసు

### ఛేదించిన జగద్గిరిగుట్ట పోలీసులు

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక మే 02-26:** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడా మేస్త్రీ నగర్‌లో ఉన్న ఒక స్క్రాప్ గోదాంలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఏప్రిల్ 30 రాత్రి యజమాని గోదాం తాళం వేసి వెళ్లగా, మరుసటి ఉదయం వచ్చి చూసేసరికి తాళాలు మరియు లోపలి డ్రాయర్ పగులగొట్టి నగదు మాయమైనట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నమ్మకమైన సమాచారం మేరకు ఒక బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి రూ. 8,000 నగదుతో పాటు ఒక డియో స్కూటీ మరియు ఐఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఆ బాలుడు రాత్రి సమయాల్లో తాళాలు వేసి ఉన్న పాత సామాన్ల దుకాణాలు, నిర్మాణం జరుగుతున్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్లి నగదు, కాపర్ వైర్లు వంటి వస్తువులను దొంగిలించి వాటిని అమ్ముతుంటాడని పోలీసులు తెలిపారు. సదరు బాలుడిపై గతంలోనూ హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో పలు బైక్ దొంగతనాలు, ఇళ్లలో చోరీ చేసిన కేసులు ఉన్నాయి. మే 2న అదుపులోకి తీసుకొని జువెనైల్ జస్టిస్ బోర్డుకు తరలించినట్లు జగద్గిరిగుట్ట డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర రెడ్డి వెల్లడించారు.